విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 2, అక్టోబరు 2024

రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర రుద్రవరం : జిల్లాస్థాయి క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు మంగళ వారం ఆయన వివరాల మేరకు సెప్టెంబర్ 30 న కర్నూల్ అవుట్డోర్ స్టేడియంలో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్- 19 ఆర్చరి లో ఎల్ మానస, సి. వెంకట శ్రీవల్లి, జి. కేతాలిన్, వి. ఆర్. జగదీశ్వరి లు జిల్లా స్థాయిలో విజయం సాధించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం జరిగింది అన్నారు. ఎంపికైన విద్యార్థులను, పి.డి. శ్రీనివాసులను అభినందించారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభకనపరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుడిపాడు ఎస్సీ కాలనీవాసుల తాగు నీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర, ప్యాపిలి : మండలం పరిధి లోని గుడిపాడు గ్రామంలో సీపీఐ కాలని ప్రజల తాగునీటి సమస్యలను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి వెంకటేశు, ప్రభుత్వ అధికారులను వారు డిమాండ్ చేశారు. మంగళవారం గుడిపాడు గ్రామంలో ఎస్సీ కాలనీ యందు త్రాగునీటి సమస్య జఠిలంగా ఉందని తక్షణమే దీనికి సంబంధించిన అధికారులు త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని వారు అన్నారు. గుడిపాడు గ్రామాన్ని సందర్శించి ఆ గ్రామ ప్రజలను చూసి వారు చలించి పోయాము అని, 75 సంవత్సరాల స్వతంత్ర దేశంలో ఇంకా మారని పాలన, ప్రజల మధ్య సమానత్వం, ఇంకా అక్కడ ప్రజలు అనాగరికతతో బతుకుతున్నారని, సమాన హక్కు,సమానత్వం అనేది కేవలం రాజ్యాంగం బుక్‌లో రాసుకున్న దానికి పరిమితని, ఇంత వరకు గుడిపాడు గ్రామంలో ప్రజల తాగునీటి సమస్యలు,కాలువలు, మౌలిక సదుపాయాలు ఎస్సీ కాలనీలో కల్పించాటలని గత కొన్ని సంవత్సరాల పాటు అక్కడ ఉన్న అధికారులను, రాజకీయ నాయకులను కోరగా నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోవడంలేదని, ఆ గ్రామ ఎస్సీ కాలనీ ప్రజలు కేవలం ఓట్ల సమయంలో మాత్రమే వారు కనిపిస్తున్నారు తప్ప మిగతా సందర్భాలలో కనిపించడం లేదన్నారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల జయా సూర్య ప్రకాష్ రెడ్డి నిర్లక్ష్యం వహిస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో గ్రామ సచివాలయం ముట్టడి చేస్తామని వారు అధికారులను హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ప్యాపిలి పట్టణ కార్యదర్శి పిక్కిలి వెంకటేష్, సిద్ధార్థ, శ్రీనివాసులు, సిపిఐ శాఖ సెక్రెటరీ రామకృష్ణ, రాము, వెంకటేష్ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

విశాలాంధ్ర బనగానపల్లె: బనగానపల్లె పట్టణంలోని కస్బా ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వై సుంకన్న అధ్యక్షతన, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎన్ ప్రతాప్ కి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారిణి 1 ఎన్ స్వరూప, మండల విద్యాశాఖ అధికారి 2 ఎం శ్రీనివాసులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి స్వరూప మాట్లాడుతూ ప్రతాప్ జిల్లాఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు అర్హులు అని పేర్కొన్నారు. క్రమశిక్షణకు విధుల పట్ల అంకితభావం, చక్కటి పరిపాలన దక్షిత, మృదుభాషిని, చక్కటి వక్తని పేర్కొన్నారు. ఎంఈఓ 2, మల్లే శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులకు చక్కటి విద్య అందిస్తే ఇలాంటి అవార్డులు వాటంతట అవే వస్తాయని అవార్డు పొందిన ప్రతాప్ దీనికి అర్హుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నంద్యాల జిల్లా సహాధ్యక్షులు సత్య ప్రకాష్ జిల్లా ఆడిట్ కన్వీనర్ యు.దస్తగిరి, కస్బ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యిని ఉపాధ్యాయులు అబ్దుల్ కలీం,ఎం పుష్పలత, బి లక్ష్మీదేవి, తెలుగు పేట పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ కృష్ణయ్య, కేయం నాగరాజు పాల్గొన్నారు.

పేద రైతులపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న గ్రీన్‌కో కంపెనీపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

రైతులకు రక్షణ కల్పించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు

విశాలాంధ్ర-నంద్యాల .. పాణ్యం మండలం పిన్నాపురం గ్రామంలో రైతులపై దౌర్జన్యం చేస్తూ జెసిబిలతో పంట పొలాలను ధ్వంసం చేస్తున్న గ్రీన్ కొ సంస్థ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, రైతులకు న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ పిన్నాపురం గ్రామంలో గ్రీన్‌కో కంపెనీ నిర్మిస్తున్న విద్యుత్ ప్రాజెక్టు కొరకు 2013 భూసేకరణ చట్టాన్ని పక్కనపెట్టి రైతులను బెదిరించి రైతుల నుండి భూములను తక్కువ రేటుతో వారికి డబ్బులిచ్చి బలవంతంగా లాక్కోవడం దుర్మార్గమని, పట్టా భూము లకు ఎకరాకు 6 నుండి 8 లక్షల వరకు ఇచ్చి పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, అప్పటి డిప్యూటీ తాసిల్దార్ నారాయణరెడ్డి రాజకీయ నాయకుల అండదండలతో గ్రీన్ కో కంపెనీ యాజమాన్యం పిన్నాపురం గ్రామంలోని పేద రైతులపై ఇష్టారాజ్యంగా దౌర్జ న్యాన్ని ప్రవర్తించడం అమానుషమన్నారు. గ్రామంలో పేద రైతులు గత 80 సంవత్సరాలుగా తమ తాత,ముత్తాతల నుండి ప్రభుత్వ భూములను, పంటలకు అనువుగా ఉన్న ఫారెస్ట్ భూములను సాగు చేసుకుని వివధ పంటలు వేసుకొని జీవిస్తున్నారని,ఈ సంవత్సరం కూడా కంది ఇతర పంటలు వేయగా గ్రీన్ కో కంపెనీ యాజమాన్యం జెసిబిలతో పంటలను ధ్వంసం చేసి పంట భూములలో దౌర్జన్యంగా రోడ్డు నిర్మించారని వీటిపై ప్రశ్నించిన రైతులపైన పోలీసులతో తప్పుడు కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. వెంటనే కలెక్టర్, ఎస్పీ, పోలీస్ అధికారులు పర్యటించి పిన్నాపురంలో జరిగిన సంఘటనను పరిశీలించి రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతులకు నష్ట పరిహారం ఇప్పించాలని సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు రైతులకు పట్టాలు ఇప్పించాలని వారు డిమాండ్ చేశారు.

విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ఆపేంత వరకు ఉద్యమం కొనసాగిస్తాం

- విద్యార్థి యువజన సంఘాల

నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - నంద్యాల : విశాఖ స్టీల్ ప్రైవేటికరణ ఆపేంత వరకు ఉద్యమం కొనసాగిస్తామని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు హెచ్చరించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణ ఆపాలని, కడప స్టీల్ ప్లాంట్ సేయిల్ ద్వారా ప్రారంభించాలని వామపక్ష, విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర పిలుపు మేరకు నంద్యాల జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, పిడిఎస్ యు సంఘాల ఆధ్వర్యంలో నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ దీక్షలను ఏఐవైఎఫ్ మాజీ నాయకులు బాబా ఫకృద్దీన్, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగరాజు, సిపిఐ నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్, రైతు సంఘాల జిల్లా కార్యదర్శి సోమన్నలు ప్రారంభించి ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మికుల సంక్షేమం గురించి పట్టించుకోలేదని, ఇప్పటికైనా విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించకుండా కేంద్ర ప్రభుత్వంతో చర్చించి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదాన్ని నిజం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు ధనుంజయ్, నాగరాముడు, నాయక్, రాంబాబు, షాహిద్, శివలతో పాటు నాయకులు సురేష్, ఎర్రిస్వామి, ఉదయ్, ప్రదీప్, రంజిత్, సురేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజా,జిల్లా ఉపాధ్యక్షులు దినేష్, సహాయ కార్యదర్శి హరి వర్ధన్, నాయకులు ఇనాయతుల్లా, సతీష్, మధు, భాస్కర్, రవి, పవన్, గిరి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధితో పాటు సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి ఎన్ఎండి ఫరూక్

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్ర వ్యాప్తంగా మొదలైన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం భాగంగా నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డు ఖలీల్ టాకీస్ పక్క సందులో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పింఛన్ ను పంపిణీ చేశారు. ఫింఛన్ దారులతో మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమస్యలేమైనా ఉన్నాయ అని అడిగి తెలుసుకున్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం 40 ఎళ్ళు వెనక్కి వెళ్ళిపోయిందని, ఇచ్చిన మాటలన్ని తప్పి జగన్ మాట, మడమ తిప్పేశారని, చంద్రబాబు ముఖ్యమంత్రి అవగానే ఇచ్చిన మాట ప్రకారం ఫింఛన్ పెంచాడని, రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపడం మొదలెటాడని, సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసి చూపిస్తున్నాడని పేర్కొన్నారు. టీడీపీ వందరోజుల పాలనలో పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు, దీపావళికి మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నిరంజన్ రెడ్డి, డాక్టర్ బాబన్, కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ , కౌన్సిలర్లు శ్రీదేవి, జైనాభి, ఇసుక చాంద్, గాలి చంద్రశేఖర్, బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా, చిన్న ఉసేని, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి బీసీ

విశాలాంధ్ర బనగానపల్లె: ప్రతి నెలా కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె మండలం నందవరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కటి అమలు పరుస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పివి కుమార్ రెడ్డి, వెంగన్న టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబు అన్నాడంటే చేస్తాడంతే ..

విశాలాంధ్ర-వెలుగోడు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను దశల వారీగా అమలు చేస్తున్నారని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. వెలుగోడు పట్టణంలోని ద్వారకా నగర్లో మంగళవారం పెన్షన్ పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరుసగా 4వ నెల 1వ తారీఖున లబ్ధిదారుల ఇల్లవద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేస్తున్న ఘనత ఎన్డియే కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అమానుల్లా, కార్యదర్శి హరిలీల, వీఆర్వో చక్రధర్ టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, పాల శంకర్ రెడ్డి, మాజీ ఎంపిపి ఎల్లాల కృష్ణుడు పాల్గొన్నారు.

భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి : ఏడీఏ

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: ప్రతి రైతు భూసార పరీక్షల ఆధారంగా పంటలకు ఎరువులు వినియోగించాలని కోవెలకుంట్ల ఏడిఏ సుధాకర్ సూచించారు. మంగళవారం మండలంలోని హరివరం గ్రామంలో రైతులు సాగుచేసిన పత్తి, మిరప, కంది పంటలను ఏడీఏ పరిశీలించి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. పత్తి పంటలో గులాబీ రంగు పురుగును సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించి నివారించు కోవాలన్నారు. 40 రోజుల పంటకు తప్పనిసరిగా లింగాకర్ష బుట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కోయిలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఆరు మండలాల్లో ఖరీఫ్ సీజన్లో 65000 ఎక రాల్లో వివిధ రకాల పంటలు సాగు కాగా 99 శాతం పంట నమోదు పూర్తి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏవో ప్రభావతమ్మ, ఆత్మ ప్రాజెక్ట్ ఏవో ఉమామహేశ్వరమ్మ, ఏఈఓ రాణమ్మ, గ్రామ వ్యవసాయ సహాయకులు సిద్ధిక్ భాష, సాయి, జగన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే శాస్త్రీయ దృక్పథం అల వర్చుకోవడానికి, పోటీ తత్వము పెంచుకోవడానికి చెకుముకి పరీక్షలు ఎంతగానో తోడ్పడతాయని వైపీపీఎం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరరాఘవయ్య అన్నారు. స్థానిక ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన చెకుముకి మండల స్థాయి పరీక్ష ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ విద్యార్థులు జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. జన విజ్ఞాన వేదిక నాయకులు ఎస్.వెంకటరమణ, ఖాజామొహిద్దీన్‌లు మాట్లాడుతూ శాస్త్రీయ సమాజ నిర్మాణమే లక్ష్యంగా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడానికి జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందని అందులో భాగంగా ప్రతి ఏటా ఈ చెకుముకి పరీక్షలు నిర్వహిస్తుందని తెలిపారు. సెప్టెంబర్ 25వ తేదీ జరిగిన పాఠశాల స్థాయి పరీక్షల్లో ఆళ్లగడ్డ మండలంలోని తొమ్మిది పాఠశాలల నుంచి వెయ్యి మంది విద్యార్థులు పరీక్ష రాయగా మండల స్థాయిలో మంగళవారం జరిగిన పరీక్షలో 66 మంది విద్యార్థులు రాస్తున్నారని తెలిపారు. ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకోగా జ్యోతిబాఫూలే స్కూల్ విద్యార్థులు తృతీయ స్థానం పొందారు. ప్రైవేటు పాఠశాలల కేటగిరిలో విశ్వశాంతి హై స్కూల్ ప్రథమ స్థానం పొందింది. రిటైర్డ్‌జడ్జి శివప్రసాద్, రిటైర్డ్ అగ్రికల్చర్ ఆఫీసర్ కైలాసనాద్ రెడ్డిచే విజేతలకు ప్రశంసాపత్రాలు ఇచ్చారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన ఆళ్లగడ్డ విద్యార్థులు



విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఆళ్లగడ్డ విద్యార్థులు ఎంపికయ్యారు. గత నెల 30వ తేదీన రాష్ట్రస్థాయి స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నంద్యాలలోని పద్మావతి నగర్ ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు నిర్వహిం చారు అరుణోదయ యూపీ స్కూల్ కు చెందిన అయినియా, సెయింట్ ఆన్స్ పాఠశాలకు చెందిన జయరాజ్, గురు రఘువీర్ కుమార్, ఏవిఆర్ పాఠశాలకు చెందిన డింపుల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని మౌళి తైక్వాండో స్పోర్ట్స్ అకాడమీ శిక్షణ గురువు ఎల్.టి చంద్ర మౌళి, ఆపున్మ ఆళ్లగడ్డ యూనిట్ అధ్యక్షులు అమీర్ భాష తెలిపారు. విశ్వశాంతి విద్యానికేతన్‌కు చెందిన ధరణి సిల్వర్ మెడల్, రాఘవేంద్ర హైస్కూల్‌కు చెందిన జయంతికుమార్ సిల్వర్ మెడల్ సాధించారన్నారు. వీరు రాష్ట్రస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

టీడీపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి

విశాలాంధ్ర-నంద్యాల : టీడీపీ సభ్యత్వ నమోదు, పునరుద్ధరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పిలుపునిచ్చారు. నంద్యాల టిడిపి కార్యాలయం (రాజ్ టాకీస్) నందు కౌన్సిలర్లు, యూనిట్ ఇంచార్జ్, క్లస్టర్ ఇంచార్జ్, వార్డు ఇంచార్జ్ లతో ఎన్ఎండి ఫిరోజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వ నమోదు అనేది ఒక గుర్తింపు మాత్రమే కాదని, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని, తెలుగు జాతి అభ్యున్నతి కోసం పాటుపడిన తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం తీసుకోవడం అనేది గొప్ప చారిత్రాత్మక నిర్ణయమన్నారు. 100 రూపాయలు చెల్లించి సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. సభ్యత్వ నమోదు ద్వారా కార్యకర్తలకు ఏదైన అనుకోని సంఘటన జరిగినపుడు 2 లక్షల రూపయల ఆర్థిక భరోసా కల్పించడం దేశ చరిత్రలో ఏ పార్టీ కూడా నిర్ణయం తీసుకోలేదన్నారు. సభ్యత్వం అందరూ నమోదు చేసుకుని రాష్ట్రంలోనే నంద్యాలను మొదటి స్థానంలో నిలపాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్ లాల్, నాగార్జున, శ్రీదేవి, జైనాభి, టిడిపి పట్టణ అధ్యక్షులు ఖలీల్, గోవిందునాయుడు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలి- సీపీఐ డిమాండ్

మహానంది: విశాలాంధ్ర .. కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి గ్రామ సమస్యలు పరిష్కరించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి అభివృద్ధి చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు.

మహానంది గ్రామంలో సమావేశం నిర్వహించారు. యు శ్రీనివాసులు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. సందర్భంగా సిపిఐ సహాయ కార్యదర్శి బాబా ప్రకృతి మాట్లాడుతూ జిల్లాలో అనేక మండలాలతో పాటు మహానంది మండలంలో గ్రామాలలో ప్రజా సమస్యలు ఎక్కడేసిన గొంగళి అక్కడ మాదిరిగానే నెలకొన్నాయని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వము పంచాయతిలకు విడుదల చేసిన నిధులను నవరత్నాలకు మళ్లించడం వల్ల గ్రామ పంచాయతీలకు నిధులు కొరత ఏర్పడంతో గ్రామ పంచాయతీల నిధులు లేక గ్రామ సర్పంచులు చేతులెత్తేసారని గ్రామాలలో అనేక సమస్యలు నెలకొన్నాయిని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంలోని ఉపముఖ్యమంత్రి గ్రామ పంచాయతీ శాఖ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ గ్రామాల సమస్యలపై దృష్టి పెట్టి గ్రామాలకు నిధులు కేటాయించాలని అన్నారు. ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మంత్రులతో సంబంధాలు ఉన్నాయని వాటి ద్వారా రాష్ట్రానికి సంబంధించిన, ప్రత్యేక హోదా,ఉక్కు పరిశ్రమ ప్రైవేటికరణ, కడప ఉక్కు పరిశ్రమ, విజయవాడలో జరిగిన వరదల సహాయక నిధులను తెప్పించుకోవడం లాంటి అనేక అంశాలపై దృష్టి పెట్టకపోగా మతతత్వ ధోరణిలో రాష్ట్ర ప్రజలను పక్క దారి మళ్లిస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సంబంధించిన అంశాలపై దృష్టి సారించాలని అన్నారు ఈ సమావేశంలో సామేలు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మహేశ్వరమ్మ శాఖ సభ్యులు గురుమూర్తి. లక్ష్మయ్య చిన్న ఆంజనేయులు భూలక్ష్మి. ఏ.లక్ష్మీదేవి. వెంకటమ్మ. ఆర్.లక్ష్మీదేవి పాల్గొన్నారు

ప్రభుత్వ గృహ నిర్మాణాల కోసం నిల్వ ఉంచిన ఉచిత ఇసుకను దోచేశారు

పోలీసులు నిగ్గు తేల్చాలి : మాజీ ఎమ్మెల్యే గంగుల



విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : పేదలు గృహాలు కట్టుకోవడానికి వ్యవసాయ మార్కెట్ యార్డులో నిల్వ ఉంచిన ఉచిత ఇసుకను అక్రమంగా దొంగతనం చేశారని మాజీ ఎమ్మెల్యే గంగుల నాని ఆరోపించారు. మంగళవారం ఆయన తన బృందంతో కలిసి మార్కెట్ యార్డులో ఇసుక మాయమైన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ లో గృహ నిర్మాణ లబ్ధిదారుల కోసం ప్రభుత్వం ఇసుకను నిలువ చేసిందన్నారు. గత పది రోజుల క్రితం నిల్వ ఉంచిన దాదాపు 610 టన్నులకు పైగా ఇసుకను అక్రమార్కులు అక్కడ నుంచి తరలించారని సంబంధిత అధికారులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. నిల్వ ఉంచిన ఇసుక 610 టన్నులని అధికారులు చెప్తున్నారని అంతకుమించి రెట్టింపు ఉంటుందని తమ దృష్టికి వచ్చిందన్నారు. హౌసింగ్ అధికారులు కేసు పెట్టడానికి వెళితే పోలీసులు కేసు పెట్టే విషయంలో జాప్యం చేస్తున్నారని విమర్శించారు. పోలీసులు వాస్తవాలను బయటికి తీయాలని ఆయన డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్ సమీప ప్రదేశాలలో సీసీ కెమెరాలలో అంతా సమా చారం నమోదై ఉంటుందన్నారు. పొట్ట కూటి కోసం ఇసుక అమ్ముకోవడానికి వచ్చిన ట్రాక్టర్లపై వేలకు వేలు జరిమానా విధిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చారని సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలంటే ఖజానా ఖాళీ అయిందని చెప్తున్నారన్నారు. ఇప్పటికే ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత మొదలైందని.. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. పోలీసులు ప్రజలకు న్యాయం చేయాలని సూచిం చారు. ఆళ్లగడ్డలో ప్రభుత్వ ఇసుకను అక్రమంగా తరలించిన వారు ఎవరనేది పోలీ సులు నిగ్గు తేల్చాలని.. పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి,

రెడ్ క్రాస్ సంస్థను బలోపేతం చేస్తాం : కలెక్టర్ రాజకుమారి గనియా

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల జిల్లాలో కొత్తగా ఏర్పాటైన రెడ్ క్రాస్ సంస్థను బలోపేతం చేయడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సంస్థ ప్రెసిడెంట్ రాజకుమారి గణియా అన్నారు. మంగళవారం రామకృష్ణ పిజి కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డ్యూనంట్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి, కోఆర్డినేటర్స్ హేమంత్ రెడ్డి, ప్రిన్సిపల్ సుబ్బయ్య, ఎన్సిసి కమాండెంట్ అరవింద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సంస్థను బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం సంతోషంగా వుందని, రెడ్ క్రాస్ అభివృద్ధికి ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. జిల్లాలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవలను ఆమె కొనియాడారు. శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల 60 మంది విద్యార్థులు రక్తదానం చేయడం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో కలెక్టర్ సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మా కళాశాల సిబ్బంది విద్యార్థులు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందు ఉంటారని తెలిపారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసిన పోలీస్‌శాఖ తరపున సూర్యమౌళి, ఆయుష్ యోగ సెంటర్, ప్రభాత్ కళాశాల, రామకృష్ణ కళాశాల, బేతంచెర్ల లైఫ్ యువనేత్ర, ఆర్పి ఇన్ఫ్రా పెట్రోల్ బంక్, గ్రీన్ కోర్ ఎనర్జీ సంస్థ తదితర సంస్థలకు ప్రశంసా పత్రాలు కలెక్టర్ అందజేశారు.

వేల్పనూరులో దొంగతనం

16.5 తులాల బంగారు నగలు.. రూ.30 వేల నగదు చోరీ

విశాలాంధ్ర- వెలుగోడు : వెలుగోడు మండలంలోని వేల్పనూరు గ్రామంలో శనివారం రాత్రి దొంగతనం జరిగింది. పూజారి వెంకటేశ్వరయ్య ఇంటిలో లేని సమయంలో ఈ దొంగతనం జరిగింది. పూజారి వెంకటేశ్వరయ్య పని మీద ఇంటికి తాళం వేసి కర్నూలుకు గురువారం వెళ్లారు. దొంగలు ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలోని నగలను, నగదును దోచుకొని వెళ్లారు. సోమవారం వెంకటేశ్వరయ్య ఇంటికి వచ్చి చూడగా దొంగతనం జరిగిందని గుర్తించి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. దొంగలు ఇంటి లోపలికి ప్రవేశించి బీరువాలో గల 16.5 తులాల బంగారు నగలు 30 వేల నగదును దోచుకొని వెళ్ళిపోయారు. ఆత్మకూరు సిఐ సురేష్ కుమార్ రెడ్డి, వెలుగోడు ఏఎస్ఐ షేక్షావలి, సీసీ టీం సీఐ సురేష్, క్లూస్ టీము సిబ్బంది సంఘటన స్థలాన్ని సందర్శించి దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. బీహార్‌కు చెందిన అంతరాష్ట్ర దొంగల పని ఉండవచ్చునని అనుమానిస్తున్నారు.

మానసిక ఒత్తిడిని జయించండి ..



విశాలాంధ్ర-నంద్యాల : నేటి యువతరం మానసిక ఒత్తిడి జయించాలని, అన్నిటి కంటే ధృడమైన మానసిక ఆరోగ్యం కలిగి ఉండాలని ప్రముఖ మానసిక వైద్య నిపుణురాలు డా.ఆరిఫా బాను సూచించారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని నేషనల్ విద్యా సంస్థలలో నంద్యాల ముస్లీం జెఎసి ఆధ్వర్యంలో సైబర్ భద్రత, ఆత్మహత్యల నివారణ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో నంద్యాల జెఎసి కన్వీనర్ మౌలానా అబ్దుల్లా, గౌరవ అధ్యక్షులు అబ్దుల్ సమద్, డా. ఆరిఫా బాను, డా.మహమ్మద్ రఫీ, డా.జఫరుల్లా, నంద్యాల టూ టౌన్ ఎస్ఐ సురేష్, నేషనల్ కాలేజ్ ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఖాన్, ఈశ్వర్, అబ్దుల్ బిన్ లైస్, నంద్యాల జెఎసి నేతలు మార్కెట్ అర్షద్, అక్బర్, రసూల్ హాజరయ్యారు., మానసిక వైద్య నిపుణురాలు డా.ఆరిఫా బాను మాట్లడుతూ ప్రజలు మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలన్నారు. మానసిక వ్యాధులకు ఇప్పుడు ఎన్నో రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. నంద్యాల టూ టౌన్ ఎస్ఐ సురేష్ మాట్లడుతూ మన మొబైల్స్ ఫోన్స్ లో ఏ కొత్త లింక్ వచ్చిన క్లిక్ చేస్తే సమస్యలో పడినట్టే అన్నారు.

వరద బాధితులకు అండగా ..

విశాలాంధ్ర బనగానపల్లె: బనగానపల్లె మండలానికి చెందిన ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు విజయవాడలోని వరద బాధితులకు తమ వంతు సాయంగా ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి రూ.42000లను చెక్కున సిఎం రిలీఫ్ ఫండ్‌కు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వరద బాధితులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాల్ఫిన్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సికిందర్ భాష, ఆదర్శ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు జిలాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర-పాణ్యం : జాతీయ యూనివర్సిటీ సౌత్ జోన్ బాస్కెట్ బాల్ పోటీలకు జేఎన్టీయూఏ జట్టు ఎంపిక పోటీలు మంగళవారం నిర్వహించారు. ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఈ పోటీలను జేఎన్టీయూఏ స్పోర్ట్స్ డైరెక్టర్ జోజి రెడ్డి ప్రారంభించారు. 30 ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 139మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన మహిళా జట్టు నవంబర్ లో కేరళ యూనివర్సిటీలో జరిగే సౌత్ జోన్ క్రీడల్లో పాల్గొంటారు. బెంగళూరు క్రైస్ట్ యూనివర్సిటీలో జరిగే పోటీలలో పురుషుల జట్టు పాల్గొంటున్నట్లు కళాశాల పిడి వెంకటేష్ తెలిపారు.

పుచ్చకాయల మాడ గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తా...

గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి

దీపావళి కానుకగా మహిళలకు గ్యాస్ సిలిండర్లు
అర్హులందరికీ సంక్షేమ పథకాలు
ముఖ్యమంత్రి చంద్రబాబు

విశాలాంధ్ర-పత్తికొండ : పుచ్చకాయలమాడ గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మంగళవారం పత్తికొండ మండలం పుచ్చకాయల మాడ గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. గ్రామం లోని కాశీశ్వర దేవాలయం దగ్గర ఏర్పాటుచేసిన ప్రజా వేదికను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పుచ్చకాయల మాడను టెక్నాలజీ గ్రామంగా తీర్చిదిద్దు తానని, ప్రతి ఇంటికీ సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని, నిరుపేదలకు ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకోవడం వలన విద్యుత్ చార్జీల భారం ఉండదన్నారు. గ్రామంలో 203 మంది పేదలకు ఇల్లు లేవని తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వమే ఇంటి స్థలం ఇచ్చి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఇస్తామన్నారు. కొత్తగా 48 మందికి పెన్షన్ మంజూరు, 15 మందికి రేషన్ కార్డులు, 132 ఇళ్లకు కులాయి కనెక్షన్,

విద్యుత్, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. దీపావళి కానుకగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు. హంద్రీనీవా నీళ్ళు గ్రామానికి అందేలా చూస్తామన్నారు. చంద్రబాబు రాక సందర్భంగా ప్రజా వేదిక దగ్గర స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, ఎమ్మెల్యే కే ఈ శ్యాంబాబు, మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు పార్థసారథి, గుమ్మనూరు జయరాం, స్థానిక నాయకులు సాంబశివారెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

లడ్డూ రాజకీయం పక్కన పెట్టి
విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై రాష్ట్ర ప్రభుత్వ స్పందించాలి

ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కీ లెనిన్ బాబు

విశాలాంధ్ర, బ్యూరో కర్నూలు....రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం లడ్డు రాజకీయాలను పక్కనపెట్టి వేలాది మందికి ఉపాధి చూపుతున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కీ లెనిన్ బాబు డిమాండ్ చేశారు .మంగళవారం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన దీక్షలో భాగంగా కర్నూల్ నగరంలోని ధర్నా చౌక్ దగ్గర విద్యార్థి యువజన సంఘాలు నిర్వహిస్తున్న నిరసన దీక్షలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఎఐఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా ,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాపిర్ భాషాలులి అధ్యక్షత వహించగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు పూలమాలలులి వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ను సందర్శించిన కేంద్ర మంత్రి కుమారస్వామి, సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మలు విశాఖ స్టీల్ ప్లాంట్ దేశంలోని అత్యుత్తమ స్టీల్ ప్లాంట్ కొనియాడి 45 రోజుల విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ రక్షించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని మోడీని ఒప్పించి విశాఖ స్టీల్ ప్లాంట్ సెయిల్ లో విలీనం చేస్తామని పూర్తి సామర్థ్యంతో నడిపిస్తామని ప్రకటించి వాటిని అమలు చేయలేదన్నారు. కోకింగ్ కోల్ పక్కనే ఉన్న గంగవరం పోర్టు నుంచి విశాఖ స్టీల్ ప్లాంట్కు రానివ్వకుండా ఉక్కు ఉత్పత్తి సామర్థ్యాన్ని తగ్గిస్తూ విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రయత్నాలు ముమ్మరం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడంలో విఫలమైన ముఖ్య మంత్రి చంద్ర బాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రజలను పక్కదారి పట్టించడం కోసం లడ్డు రాజకీయాలను చుట్టూ తిప్పుతూ రాష్ట్ర ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. 32 మంది విద్యార్థుల యువకుల బలిదానంతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ నేడు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల వ్యక్తులకు అప్పజెప్పడానికి ప్రయత్నిస్తా ఉంటే దాన్ని అడ్డుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం సన్నాయి నొక్కులు నొక్కుతూ ఎన్ని రోజులు నష్టాలు భరించాలని ముఖ్యమంత్రి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. నిజంగా విశాఖ స్టీల్ ప్లాంట్ నష్టాలలో ఉంటే ఎన్నికల ముందు చంద్ర బాబు నాయుడుకు నష్టాలు కనిపించలేదా ప్రశ్నించారు.

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునెప్ప, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలకృష్ణ అంజిబాబు, పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి భాస్కరులు మాట్లాడారు. నిరసన దీక్షలో కూర్చున్న వారు ఏఐటియుసి నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ జిల్లా నాయకులు హుస్సేన్ భాష , వీరేష్, రాము ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప జిల్లా నాయకులు సాయి, అమరు, అంజి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, ఉపాధ్యక్షులు శరత్, జిల్లా నాయకులు అశోకు, అభి , మధు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు జిల్లా ఉపాధ్యక్షులు రాజీవ్ సహాయ కార్యదర్శులు శ్రీరాములు రమేష్ , చంటి, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు అఖండ , జిల్లా ఉపాధ్యక్షులు రమణ, నరేష్, దామోదం పాల్గొన్నారు

కర్నూల్లో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తా.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్

విశాలాంధ్ర. బ్యూరో కర్నూలు.. కర్నూల్లో క్రీడల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. నగర శివారులోని రిడ్జ్ స్కూల్లో ఏపీ, తెలంగాణ సిబిఎస్ఈ క్లస్టర్ సెవెన్ ఇంటర్ స్కూల్ ఫుట్ బాల్ టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా విద్యార్థులను పరిచయం చేసుకొని ఫుట్ బాల్ ఆడారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుండి 150 పాఠశాలలు ఈ పోటీల్లో పాల్గొనడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇలాంటి పెద్ద క్రీడా పోటీలు హైదరాబాద్, వైజాగ్ లాంటి పెద్ద పెద్ద నగరాల్లో జరుగుతాయని.. అయితే ఈ పోటీలకు కర్నూలుకు చెందిన రిడ్జ్ పాఠశాల వేదికవ్వడం గర్వకారణమన్నారు. క్రీడాకారులకు ఎలాంటి అన్ని వసతులు కల్పిస్తూ పోటీలను విజయవంతంగ నిర్వహిస్తున్న యాజమాన్యాన్ని మంత్రి అభినందించారు. క్రీడలకు యూఎస్, చైనా, యూరప్ దేశాలు అత్యధిక ప్రాధాన్యత ఇస్తాయన్నారు. మన దేశంలో కూడా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇటీవలె తాను కేంద్ర మంత్రిని కలిసి కర్నూల్లో అత్యాధునిక క్రీడా సౌకర్యాలు కల్పించాలని కోరినట్లు గుర్తు చేశారు.

వివిధ ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. చదువు మాత్రమే కాకుండా క్రీడల్లో కూడా పాల్గొనేలా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలన్నారు. ఇక కర్నూల్లో క్రీడలకు తమ టిజివి సంస్థల తరుపున అన్ని విధాలా సహకారం అందిస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం తరుపున కూడా క్రీడల అభివృద్ధికి సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర సంస్థల వ్యవస్థాపకులు పుల్లయ్య, మోహన్ కుమార్, గోపినాథ్, వల్లపురెడ్డి జనార్థన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి టి.జి భరత్

విశాలాంధ్ర. బ్యూరో కర్నూలు.. కర్నూల్ నగరంలోని ఎన్.ఆర్ పేటలో రాష్ట్ర మంత్రి టి.జి భరత్ ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందించారు. మంత్రి మాట్లాడుతూ పెరిగిన పింఛన్లతో అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నా రన్నారు. సెలవు ఉంటే ఒక రోజు ముందే పింఛన్ పంపిణీ చేస్తామని అవ్వా తాతలకు భరోసా ఇచ్చా మని చెప్పారు. ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు పాల్గొన్నారు.

కేశవరెడ్డిలో ఘనంగా దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్.. నగరంలోని అన్ని కేశవరెడ్డి పాఠశాలలో దసరా పండుగ ను పురస్కరించుకొని ముందస్తుగా మంగళవారం నాడు దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో

భాగంగా 9 మంది దేవతామూర్తుల విగ్రహాలకు పట్టు వస్త్రాలతో అలంకరించి బొమ్మల కొలువును ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఆటపాటలతో పాటు చిరునాటికలను ప్రదర్శించారు ముఖ్యంగా దుర్గాదేవి అవతారాలతో కూడిన వేషధారణలు నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులకు కనువిందుని చేసాయి. కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షులు యస్. కేశవరెడ్డి మాట్లాడుతూ రాముడు రావణుణ్ణి వధించిన సందర్భంగా అలాగే మహిషా సురుడ నే రాక్షసుని దుర్గామాత వధించి సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దసరా పండుగ ను జరుపుకుం టారన్నారు. ఈ తొమ్మిది రోజులు అమ్మవారికి ఒక్కొక్క రోజు అలంకారం చేస్తూ 10వ రోజు దుర్గాదేవిని ఆరాధించడం మన ఆచర మన్నారు. దసరా పండుగ అనేది కేవలం ఒక ఆధ్యాత్మిక ఉత్సవం మాత్రమే కాకుండా భారతీయ సంస్కృతికి ముడిపడి, సమాజంలో ప్రేమ, సఖ్యత విశ్వాసాన్ని ప్రజలందరికీ పంచు తుందన్నారు. ఇలాంటి సంస్కృతి విలువలను తమ పాఠశాల విద్యార్థులకు నిరంతరం తెలుపుతూ వాళ్లలో ఆధ్యాత్మికత భావనను పెంపొందిస్తున్నట్లు చెప్పారు.

అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి ప్రాధాన్యం : ఎంపీ

విశాలాంధ్ర ఆస్పరి (కర్నూలు జిల్లా) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమంకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు అన్నారు. సోమవారం మండల పరిధిలోని అటేకల్లు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ 2014 టీడీపీ పాలనలో చంద్రబాబు పింఛన్ను రూ.2వేలకు పెంచగా 2019లో అధికారంలోకి వచ్చిన జగన్రెడ్డి రూ.3వేలకు పెంచుతున్నట్లు హామీ ఇచ్చి ఐదేళ్లపాటు పెంచకుండా వృద్ధులను మోసం చేశారన్నారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా పెన్షన్ 3వేలు

నుంచి 4వేలు, వికలాంగులకు 3వేలు నుంచి 6వేలకు పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రత్నమ్మ భర్త మాజీ డైరెక్టర్ కృష్ణ యాదవ్, తంగరడోన ఎంపీటీసీ నరసప్ప, మాజీ ఎంపీటీసీ శివకుమార్, టిడిపి నాయకులు బత్తిన జీవన్ కుమార్, రాజశేఖర్, శేషిరెడ్డి, నర్సిరెడ్డి, సుదర్శన్ యాదవ్, రామకృష్ణ, వీరేష్, తలారి సిద్దు, టిడిపి కూటమి నాయకులు ,కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమాజంలో ప్రతి ఒక్కరూ వృద్ధులకు అండగా ఉండాలి

విశాలాంధ్ర. బ్యూరో కర్నూలు.. నవమాసాలు మోసి కని పెంచి పెద్ద చేసిన తరువాత వృద్ధాప్యానికి వచ్చిన తరువాత తమ తల్లిదండ్రుల ఆలనా పాలనను కుటుంబ సభ్యులు విస్మరిస్తున్నారని రాయలసీమ మహిళా సంఘ అధ్యక్షురాలు, వసతి గృహం నిర్వాహకురాలు రాయలసీమ శకుంతల

అవేదన చెందారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా మంగళవారం కర్నూలు నగరంలోని అశోక్ నగర్ పంపు హౌస్ వద్ద ఉన్న పట్టణ నిరాశ్రయ మహిళా వసతి గృహం లోని వృద్ధులను శకుంతల దుశాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గోరంట్ల శకుంతల మాట్లాడుతూ తమ పిల్లల ఆదరణ కోల్పోయి అనాథలుగా వసతి గృహంలో ఉంటున్న వృద్ధులకు సేవచేసే భాగ్యం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. వృద్ధాప్యంలో ఉన్న వీరికి ప్రతి ఒక్కరు చేయూత ఇవ్వడతో పాటు, వారిని ఆదుకోవాలన్నారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఒంటరిగా వదలకుండా వారి బాగోగులు చూస్తూ వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. బిజీ పేరుతో తల్లిదండ్రులను ఆశ్రమల్లో వదిలేస్తూ చేతులు దులుపుకుంటు న్నారని ఆవేదన చెందారు. వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వాలు పాటుపడాలని సూచించారు.

విశాలాంధ్ర : కోడుమూరు : అంతర్జా తీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా కోడుమూరు స్నేహ వృద్ధాశ్రమంలో కో -లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మదన శేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం స్నేహ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు సుభాషిణి సమక్షంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. వైద్య సిబ్బంది దాదాపు 56 మంది వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ మదన శేఖర్ మాట్లాడుతూ వృద్ధుల రక్షణ కోసం,వారి మద్దతు కోసం వ్యవస్థలను బలోపేతం చేయడం ఈ దినోత్సవం ప్రాముఖ్యత అని, ఈ ఏడాది గౌరవంగా వృద్ధాప్యం అను నినాదంతో నిర్వహిస్తున్నామనన్నారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు 'నారాయణ' విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర, ఎడ్యుకేషన్ : కర్నూలు నగరం బుధవార పేట నారాయణ స్కూల్ విద్యా ర్థులు నంద్యాల పట్టణం లోని పద్మావతి నగర్లోని డిఎస్ఎ ఇండోర్ స్టేడియం

లో సెప్టెంబర్ 30న జరిగిన తైక్వాండో జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మంగళవారం స్థానిక నారాయణ పాఠశాలలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నారాయణ విద్యాసంస్థల ఏజీఎం ఎస్.రమేష్ కుమార్ హాజరై రాష్ట్ర పోటీలకు ఎంపికైన క్రీడాకారులు బి.లైఖ్యశ్రీ చందన, జి.కార్తీకలను అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ యం.శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయి పోటీల్లో అండర్-17 బాలికల విభాగంలో బి.లైఖ్యశ్రీచందన, జి.కార్తీకలు బంగారు పతకం సాధించారని తెలిపారు. అండర్-14లో జి.మహమ్మద్ అద్నాన్ తృతీయ స్థానం, అండర్-17లో మనోజ్ కుమార్ ద్వితీయ స్థానంలో నిలిచారని చెప్పారు. తైక్వాండో కోచ్ జి.షబ్బీర్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ నెల 6 నుండి 8 వరకు తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో బి.లైఖ్యశ్రీ చందన, జి.కార్తీకలు పాల్గొంటా రని తెలిపారు. కార్యక్రమంలో ఏవో తిమ్మారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర - పెద్దకడ బూరు : మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ

వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ హైదరాబాద్ వారి సహకారంతో ఎస్సీ సబ్ ప్లాన్ కింద రైతు మిత్ర గ్రూపుకు 13.5 లక్షలు విలువ చేసే వ్యవసాయ పరికరాలను ఎస్సీ సబ్ ప్లాన్ చైర్మన్ డాక్టర్ బాలకృష్ణ, శాస్త్రవేత్త డాక్టర్ రమేష్ నాయక్, చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ రైతులు వ్యవసాయ పరంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ట్రాక్టర్ పరికరాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వీటిని ఎస్సీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని, గ్రూపుగా ఏర్పడిన రైతులు పరికరాలను సంరక్షించడం లోను, పరికరాలను సద్వినియోగ పరుచుకొనుటలోను బాధ్యత వహించా లన్నారు. ప్రతి పరికరాలను అందరి ఆమోదయోగ్యమైన ధర నిర్ణయించి బాడుగలకు ఇచ్చుకొని ఆదాయం పెంపొందించుకున్నప్పుడే నార్మ్ సంస్థ సంతోషిస్తుందని తెలిపారు. నార్మ్ సంస్థలో రైతులకు ఉపయోగపడే శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని వ్యవసాయంలో ఆధునిక పద్ధతులపై అవగాహన పెంపొందించు కోవాలని కోరారు అనంతరం రెండు కల్టివేటర్లు, రెండు పవర్ వీడర్లు, రెండు డిస్క్ నాగల్లు, రెండు చెక్కల నాగల్లు, రెండు లెవలింగ్ బ్లేడ్లు, రెండు విత్తన గొర్రులు, రెండు రోటోవే టర్లు, రెండు మల్చర్లు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో టెక్ని కల్ అధికారులు డాక్టర్ విజేంద్రరెడ్డి, శ్రీధర్, వ్యవసాయ సహాయకులు మహేష్, వెంకటేశ్ నాయక్, గ్రామ సర్పంచ్ జానకమ్మ పాల్గొన్నారు.

హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ కర్నూల్కు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన మాటనిలబెట్టుకొని హైకోర్టు బెంచి ప్రతిపాదన చేసిన ముఖ్యమంత్రి నారా చంద్ర

బాబు నాయుడు కర్నూల్ జిల్లా పర్యటనలో భాగంగా కర్నూల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి. కృష్ణమూర్తి టిడిపి లీగల్ సెల్ కేఈ జగదీష్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాశెట్టి శ్రీనివాసులు తదితరులు ఓర్వకల్ విమానాశ్రయంలో కలిసి వారికి వినతిపత్రం సమర్పించారు అడ్వకేట్ కమ్యూనిటీకి భద్రత లేనందువల్ల ప్రతి అడ్వకేట్ కు మరియు ఫ్యామిలీ మెంబర్స్కు లక్ష రూపాయల ఇన్సూరెన్స్ ప్రవేశపెట్టాలన్నారు. న్యాయ వాదులకు ఇంటి నిర్మాణ రూపం లో ప్రభుత్వం రేటు ప్రకారం కట్టించి మంజూరు చేయాలన్నారు. 60 సంవత్సరాల దాటిన న్యాయవాదులకు పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాస్ బట్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మాంసపు విక్రయాలు బంద్

విశాలాంధ్ర - కర్నూలు సిటీ :గాంధీ జయంతి పురస్కరించుకుని బుధవారం నగరంలో మాంసపు విక్రయాలు చేయరాదని నగరపాలక ఆరోగ్యధికారి డా. వి.విశ్వేశ్వర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కబేళాలు, మాంసము దుకాణములు బుధవారం తప్పనిసరిగా మూసివేయాలని, హెూటల్స్, రెస్టారెంట్లలో మాంసాహారం అమ్మరాదని పేర్కొన్నారు. ఎవరైనా దీనిని అతిక్రమించి విక్రయాలు చేస్తే, వారిపై భారీ జరిమానాతో పాటు వారి వ్యాపార లైసెన్స్ను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అంతేకాకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆరోగ్యధికారి తెలిపారు.

ఎమ్మిగనూరు ప్రొహిబిషన్.ఎక్సైజ్ స్టేషన్కు నూతన

విశాలాంధ్ర, ఎమ్మిగనూరు .. సాధారణ బదిలీల్లో భాగంగా మంగళవారం ఎమ్మిగనూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నూతన ఎక్సైజ్ సీఐ గా ఎ. రమేష్ రెడ్డి, నూతన ఎక్సైజ్ ఎస్ ఐ గా ఇస్మాయిల్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మిగనూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ నూతన ఎక్సైజ్ సీఐ ఎ.రమేష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ సెబ్ నుంచి ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖలో విలీనం అయిన తర్వాత అన్నమయ్య జిల్లా,మదనపల్లి స్టేషన్ నుంచి ఎమ్మిగనూరు ఎక్సైజ్కు బదిలీ అయ్యారన్నారు. ఎమ్మిగనూరు ఎక్సైజ్ స్టేషన్కు నూతనంగా ఎక్సైజ్ ఎస్సై ఖాజా ఇస్మాయిల్, ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్ళు, ఐదు మంది కానిస్టేబుళ్లు, ఇద్దరు మహిళా కానిస్టేబుళ్లు వచ్చారన్నారు.

గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి చొరవ చూపండి

కర్నూలు జిల్లా సాగు తాగునీటి సమస్యను పరిష్కరించండి
పలువురు ఎమ్మెల్యేలు సీఎంకు వినతి

విశాలాంధ్ర ఓర్వకల్లు.. ఉమ్మడి కర్నూల్, నంద్యాల జిల్లా ఎమ్మెల్యేలు.. కర్నూలు జిల్లా సి బెళగల్ మండలం వద్ద ఉన్న గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణానికి చొరవ చూపాలని ప్రాజెక్టు పనులు మొదలుపెట్టేందుకు అనుమతులు ఇవ్వాలని సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉమ్మడి కర్నూల్ నంద్యాల జిల్లా పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి , డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, టీడీపి సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి శ్రీ గౌరు వెంకట రెడ్డి, టీడీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందించారు పత్తికొండ నియోజకవర్గంలోని పుచ్చ కాయల మడ గ్రామంలో పింఛన్ పంపిణీకు వచ్చిన సందర్భంగా ఓర్వకల్లు విమానాశ్రయంలో ప్రాజెక్టు పూర్తయితే, కర్నూలు, కెసి కెనాల్తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు తాగునీటి అవసరాలు తీర్చడమే కాకుండా, ఖరీఫ్ మరియు రబీ రెండింటికి సంబంధించి కర్నూలు మరియు కడప జిల్లాల్లోని 2,65,628 ఎకరాల కెసి కెనాల్ ఆయకట్టుకు పూర్తి హామీ లభిస్తుంది. భూసేకరణ మినహా ప్రాజెక్టుకు రూ.2,400 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి నివేదికలతో ఒకసారి ఇరిగేషన్ అధికారులను కలిసి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలని ఎమ్మెల్యేలను కోరారు.

రాయలసీమ యూనివర్సిటీలో కబడ్డీ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ .. క్రీడలు మానసిక వికాసానికి దోహదం చేస్తాయని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎన్.టి.కె. నాయక్ పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల విద్యార్థుల కబడ్డీపోటీలు మంగళ వారం వర్సిటీ ప్రాగంణంలోని గ్రౌండులో ఘనంగా ప్రారభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థిదశనుండి క్రీడల్లో రాణించి విశ్వవిద్యాలయానికి

మంచిపేరు తీసుకురావాలని వి.సి. ఆకాంక్షించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమంటూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. కార్యక్రమానికి జిల్లాక్రీడల అధికారి బి. భూపతి శారీరక మానసిక వికాసానికి క్రీడలు దోహదంచేస్తాయన్నారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి వివిధ కళాశాలలనుండి వచ్చిన విద్యార్థులకు వర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ పి. శివకిషోర్ స్వాగతం పలికారు. రెండురోజులపాటు కొనసాగే ఈ పోటీల్లో మొత్తం 16 టీంలు పాల్గొంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం లో వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు డాక్టర్ పి. మార్తయ్య, డాక్టర్ జి.చంద్రశేఖర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు జిజి హెచ్ గైనిక్ విభాగంలో సిటీజి ఫీటల్ మానిటర్స్ ఓటి టేబుల్ ప్రారంభం

విశాలాంధ్ర , కర్నూలు వైద్యశాల:

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో అమెరికా లోని చికాగో లో నివసించే 1962,1963 బ్యాచ్ కు చెందిన కర్నూలు మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థులు కృష్ణా రెడ్డి. అరుణ దంపతులు తమ మాతృమూర్తి పెన్నబడి గంగులమ్మ జ్ఞాపకార్థం 30 లక్షల రూపా యల విలువైన వివిధ ఎక్విప్మెంట్స్ ను ప్రభుత్వ సర్వజన వైద్యశాల కర్నూలుకు విరాళంగా ఇచ్చారు. ఈ ప్రారంభోత్సవ సందర్భంగా కర్నూలు ప్రభుత్వ సర్వజన

వైద్యశాల పర్యవేక్షకులు డాక్టర్ సి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గైనిక్ డిపార్ట్మెంట్లో విలువైన వైద్య పరికరాలు బిటి -350 సిటీజి మానిటర్స్ -2 మరియు ఓటి టేబుల్-1లను ఈ రోజు గైనిక్ డిపార్ట్మెంట్ లో ప్రారంభించినట్లు తెలియజేశారు. ఆసుపత్రిలో సిటీజి మానిటర్స్ ద్వారా గర్భవతులకు కాన్పు సమయంలో శిశు వు గుండె పనితీరు, గుండె రేటును కంటిన్యూగా మానిటరింగ్ చేయడం వలన హైరిస్క్ కేసస్ లో డెలివరీకి ఉపయోగించి మోర్టాలిటీ రేటు తగ్గించవచ్చన్నారు.

సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర కర్నూల్ ఎడ్యుకేషన్ : రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలో జరిగినటువంటి లా మూడో ఐదు సంవత్సరాల పరీక్ష ఫలితాలు 2 4 6 8 10 సెమిస్టర్ల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎన్ టి కె నాయక్ ఆదేశాల మేరకు ఫలితాలను విడుదల చేశారు.లా త్రీ ఇయర్స్ కోర్స్ సెమిస్టర్ 2 16 మందికి గాను ఆరు మంది పాస్, ఫోర్త్ సెమిస్టర్ 127 గాను 55 మంది పాస్, ఆరవ సెమిస్టర్ 35 గాను త్రీ మెంబర్స్ పాస్, లా ఐదు సంవత్సరం సెమిస్టర్ టు ఇద్దరు గాను ఒకరు పాస్, ఫోర్త్ సెమిస్టర్ 14 మంది గాను ముగ్గురు పాస్, ఆరవ సెమిస్టర్ ఒకరు గాను జీరో, ఎనిమిదవ సెమిస్టర్ 25 గాను ఏడుగురు పదవ సెమిస్టర్ గాను ఇద్దరు గాను ఒకరు పాస్ అయినట్లు తెలిపారు.

కాంగ్రెస్ నాయకురాలు కె వెంకటలక్ష్మి మరణం పార్టీకి తీరని లోటు

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి మురళీకృష్ణ

విశాలాంధ్ర జిల్లా పరిషత్ కర్నూల్ : సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు కె.వెంకటలక్ష్మి ఈరోజు తెల్లవారు జామున మరణించడం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పి మురళీకృష్ణ అభిప్రాయ పడ్డారు. చిదంబరా వీధిలో గల ఆమె ఇంటికి వెళ్లి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి భౌతికకాయంపై కాంగ్రెస్ పార్టీ పతాకమును పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మురళీకృష్ణ గారు మాట్లాడుతూ కర్నూల్ నగరం చిదంబర వీధికి చెందిన వెంకటలక్ష్మి కాంగ్రెస్ పార్టీలో 1990 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తూ ఏ ఇతర పార్టీల వైపు చూడకుండగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఆమె జీవిత యాత్ర కొనసాగించిందనీ పార్టీ కార్యక్రమాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేదని చివరికి కాంగ్రెస్ పార్టీలో ఉండి మరణించడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటుగా మిగిలి పోయిందనీ కాంగ్రెస్ పార్టీ ఒక సీనియర్ కార్యకర్తని పోగొట్టుకోవడం చాలా బాధాకరమని. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నామని మురళీకృష్ణ గారు ఒక పత్రికా ప్రకటనలో అభిప్రాయపడ్డారు.

పేదల పక్షపాతి సీఎం చంద్రబాబు

విశాలాంధ్ర ఆదోని రూరల్ : పేద,బడుగు, బలహీన వర్గాల బాగోగులను పంచుకుంటూ ప్రతి లబ్ధిదారునికే సంక్షేమం అందించే ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక్కడేనని టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ తెలియజేశారు.మంగళవారం హోవన్న పేట పెన్షన్ల పంపిణీ కార్యక్రమములో ఉదయం గం,, 6లకే ఆమె పాల్గొని చేతుల మీదుగా వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్ అందజేశారు.ఒకటవ తేదీన ఉదయాన్నే పెన్షన్లను అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారమే మూడు నెలల వెయ్యి రూపాయలు పెంచి 7000 మొదటి నెల ఇచ్చినప్పటికీ ప్రతి నెల 4000 పెన్షన్ అందివ్వడం గర్వంగా చెప్పగలుగుతున్నామన్నారు.

జిల్లాస్థాయి ఖోఖో పోటీలకు రేయిన్బో విద్యార్థి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : కోసిగిలో ఇటివల జరిగిన ఎస్జీఎఫ్ అండర్ - 14 విభాగంలో తాలూకా స్థాయి ఖోఖో పోటీల్లో పెద్దకడబూరు గ్రామం లోని రేయిన్ బో ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థి బీఆర్ నవీన్కుమార్ ప్రతిభ చాటి జిల్లాస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారు. దీంతో మంగళ

వారం పాఠశాల డైరెక్టర్ రంగారెడ్డి, కరస్పాండెంట్ గోవిందరెడ్డి, ప్రధానో పాధ్యాయులు ప్రసాద్, ఉపాధ్యాయులు జె పుల్లయ్య, రామకృష్ణ, అశోక్, పీఈటీ అంజి నవీన్ కుమార్ను ప్రత్యేకంగా అభినందించారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 2, అక్టోబరు 2024

రెండో రోజు కొనసాగిన నియోజక వర్గ స్థాయి క్రీడా పోటీలు

విశాలాంధ్ర. నందికొట్కూరు

నందికొట్కూరు నియోజక వర్గ స్థాయి అండర్ 17/14 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాలికల మీట్ కం సెలక్షన్స్ రెండవ రోజు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ షావలి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు ఉషా రాణి హాజరయ్యారు. ముందుగా అతిథులు రిబ్బన్ కట్ చేసి క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం అండర్ - 17 వాలీబాల్ క్రీడలో నందికొట్కూరు, జూపాడు బంగ్లా మండలాల క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడల్లో రిజర్వేషన్ ల ద్వారా ఉన్నత విద్య లోనూ,ఉద్యోగాల్లోనూ అవకాశాలు మెండుగా ఉన్నాయని వాటిని విద్యార్థినులు అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ క్రీడలకు నందికొట్కూరు నియోజక పరిధిలోని 6 మండలాల లోని పాఠశాలల నుండి బాలికలు దాదాపు 200 మంది క్రీడాకారిణులు హాజరు కావడం జరిగిందన్నారు. వాలీబాల్, ఖో- ఖో, కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, యోగా, చెస్ క్రీడలలో బాలికల విభాగంలో హెూరాహెూరీగా పోటీలు కొనసాగయున్నారు.ఇక్కడ సెలెక్ట్ కాబడిన క్రీడాకారులు నియోజక వర్గ జట్టుగా ఏర్పడి కర్నూలు లో జిల్లా స్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొంటారన్నారు. అనంతరం సాయంకాలం జరిగిన బహుమతి ప్రధాన వేడుకలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు బహూకరించారు.

కార్యక్రమంలో స్కూలు గేమ్స్ ఫెడరేషన్ నియోజక వర్గ కో- ఆర్డినేటర్ కృష్ణ , మండల ఎస్ జి ఎఫ్ కో-ఆర్డినేటర్లు వీరన్న,రాజశేఖర్,వెంకటేష్,శ్రీనివాసులు, మురళీ నాయక్ ఫిజికల్ డైరెక్టర్లు శ్రీనాథ్ పెరుమాళ్ళు, స్వామి దాసు రవికుమార్,రామకృష్ణ,శివన్న, సుంకన్న చంద్ర శేఖర్,వెంకటేశ్వర్లు, శ్రీధర్ కుమార్,దోరతి, పద్మలత జసింత,విజయకుమారి, రాజేశ్వరి, జయమ్మ, సరస్వతి,అరుణ, చెన్నమ్మ,పద్మ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ కబడ్డీ కోచ్ విక్రమ్,(వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేద కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం

కాటేపోగు రాజ్ కుమార్ డాక్టరేట్

విశాలాంధ్ర జూపాడు బంగ్లా : మండలం తరిగొపుల గ్రామానికి చెందిన కాటేపోగు వెంకటేశ్వర్లు, కాటేపోగు ఎలిశమ్మ కుమారునికి తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో ఇంజనీరింగ్ వి భాగంలో ఈసీఈ వీబాగాపు పరిశోధక విద్యార్థి కాటే పోగు రాజ్ కుమార్ 28 సంవత్సరాల వయస్సు డాక్టరేట్ ప్రధానం చేశారు. కాటేపోగు రాజకుమార్ కు ప్రొఫెసర్ ఉమామహేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో డిజైన్ అండ్ మోడలింగ్ ఫర్ హై స్పీడ్ వీ ఎల్ ఎస్ ఐ సర్క్యూట్ యూజింగ్ త్రు సిలికాన్ వయాస్ అనే అంశంపై పరిశోధన పత్రాలు ఆయనకి సమర్పించారు. తండ్రి ఒక సాధారణ కూలి , తల్లి ఆశ వర్కర్ గ పనిచేస్తూ . రాజ్ కుమార్ ని ఎంతో కష్టపడి ఉన్నత చదువుచదివించారు. వారి కష్టానికి ప్రతిఫలంగా తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం ఎంతో కష్టపడి శ్రమించి ఇంజనీరింగ్ ఈ సి ఈ విభాగంలో బీటెక్,ఎంటెక్, పి హెచ్ డి పూర్తి చేసి చిన్న వయసులోనే డాక్టరేట్ సాధించడం తో సంతోష దగ విషయమని తల్లిదండ్రులు, కుటుంబీకులు సంతోషం వ్యక్తం చేశారు.

నేడు మాంస విక్రయాలు నిర్వహించరాదు

విశాలాంధ్ర ఆత్మకూరు టౌన్: నేడు ఆత్మకూరు పట్టణంలో మాంస విక్రయాలు నిర్వహించరాదని ఆత్మకూరు పురపాలక సంఘం కమిషనర్ రమేష్ బాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహాత్మా గాంధీజీ జన్మదినం సందర్భంగా చికెన్, మాంసం, చేపలు, హెూటల్ విక్రయదారులు జంతువులను వధించ రాదన్నారు. వాటితో తయారుచేసిన ఆహార పదార్థాలను హెూటల్ నిర్వాహకులు విక్రయించరాదన్నారు. జంతువు లను వధించి విక్రయించిన చట్ట ప్రకారము తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

ఆళ్ళగడ్డ మెప్మా విభాగంలో బదిలీలు

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : ఆళ్ళగడ్డ మునిసిపాలిటీలోని మెప్మా విభాగము నందు సాధారణ బదిలీలు జరిగాయి. సిటీ మిషన్ మేనేజర్ శోభ కర్నూలు పి.డి కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఆమె స్థానములో డి. ఎం.సి రాములు జాయిన్ అయ్యారు. అలాగే కమ్యూనిటీ ఆర్గనైజర్ గా విధులు నిర్వహిస్తున్న చాట్ల వెంకట సుబ్బయ్య ఆత్మకూరు నగర పంచాయతీ కి బదిలీ అయ్యారు. హిమ బిందు మరియు హుస్సేన్ బి ఆళ్ళగడ్డ మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టి కమిషనర్ వెంకటరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

విద్యుత్ అధికారుల మాయాజాలం

.."0"విద్యుత్ బిల్స్
..ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీ మీటర్ల దుర్వినియోగం.
.. గ్రామ సచివాలయం, హెల్త్ క్లినిక్‌లకు కేటాయించిన వైనం

విశాలాంధ్ర డోన్ రూరల్: వారు తలచు కుంటే రాత్రికి రాత్రే మీటర్లు, ట్రాన్స్ ఫార్మర్‌లు వెలుస్తాయి. వారు తలచు కుంటే తిమ్మిని బమ్మి చేయగలరు.బమ్మిని తిమ్మి చేయగల సమర్థులు.వారే విద్యుత్ అధికారులు. అట్టడుగు వర్గాల వారి నుండి, దిగువ మధ్యతరగతి కుటుంబాల వారి నుండి కస్టమర్ ఛార్జెస్, సర్వీస్ ఛార్జెస్, ఆలస్య అపరాధ రుసుము అంటూ ముక్కు పిండి విద్యుత్ చార్జీలు వసూలు చేసే అధికారులు ఎస్సీ ,ఎస్టీలకు కేటాయించిన మీటర్లను గ్రామ సచివాలయా నికి, హెల్త్ క్లినిక్‌కు కేటాయించడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గుమ్మ కొండ గ్రామ సచివాలయం, హెల్త్ క్లినిక్‌లకు చిట్యాల సుధాకర్ సర్వీసు నంబర్ 8222113000607 వై.రంగన్న సర్వీస్ నంబర్ 8222113000607 అను పేర్లతో విద్యుత్ మీటర్లను కేటాయించారు. వీరు గుమ్మకొండ గ్రామ ఎస్సీ ఎస్టీలకు చెందిన వారే. వారికి గ్రామం లో సొంత ఇల్లు ఉన్నాయి.కాని సుధాకర్ హైదరాబాద్‌లో, వై రంగన్న సొంత గ్రామంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.వీరి పేర్ల మీదనే గత ప్రభుత్వ హాయంలో ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీ క్రింద కేటాయించే విద్యుత్ మీటర్లు గ్రామ సచివాల యానికి, హెల్త్ క్లినిక్ కు కేటాయించారు. గత ప్రభుత్వ హాయంలో సాక్షాత్తు ఆర్థిక మంత్రి బుగ్గన రాజారెడ్డి గ్రామ సచివాలయం ప్రారంభిచడం విశేషం. ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపట్టాలని ఎస్సీ ఎస్టీలకు చెందిన పలువురు కోరుతున్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎల్లార్తి ఉరుసు

విశాలాంధ్ర, హెూళగుంద. మండలంలోని ఎల్లార్తి షేక్షావలి, షాషావలి 362వ ఉరుసు మంగళవారం జియారత్ కార్యక్రమాలతో ప్రశాంతంగా ముగిసింది. స్వామివారికి దర్గా పీఠాధిపతి నూర్ బాబా గంధాన్ని మేళ తాళాలతో, ఫకీరు స్వామి విన్యాసాలతో పురవీధుల గుండా ఊరేగిస్తూ ప్రత్యేక ఫాతిహాలు చదివించారు. జియారత్సందర్భంగ దర్గాలు భక్తులతో కిటకిటలా డాయి. ఉర్సు ఉత్సవానికి సిఐ శ్రీనివాస్ నాయక్, ఎస్సై బాల నరసింహులు ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు. వక్ఫ్‌బోర్డ్ అధికారులు దర్గాలను రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్పంచ్ కురువ చాముండేశ్వరి త్రాగునీ రు, విద్యుత్, పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకున్నారు. ఉరుసు కార్యక్రమంలో ఈవో ఇమ్రాన్, దర్గా నిర్వాహకుడు మల్లికార్జున, వైకాపా నాయకులు ధర గన్న, ఎస్కే గిరి, ఎంపీటీసీ సభ్యులు, ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

గ్యాస్ బండల కోసం తప్పని ఎదురుచూపులు

విశాలాంధ్ర, హెూళగుంద: హెూళగుందలో ప్రతి మంగళవారం సరఫరా అయ్యే గ్యాస్ బండల కోసం ప్రజలు ఎదురుచూపులు చూశారు. ఉదయం 7 గంటల నుండి గ్యాస్ బండలను వరుసగా పెట్టి గంటల తరబడి ఎదురు చూసామని ప్రజలు వాపోయారు. ఆదోని నుండి వచ్చే గ్యాస్ బండల బండి ఎప్పుడు వస్తుందో, ఎక్కడ వస్తుందో అంటూ ఫోన్లో సమాచారం తెలుసుకొని ప్రజలు మండుటెండను లెక్కచేయకుండా పడిగాపులు కాశారు. పనులకు స్వస్తి పలికి గ్యాస్ బండల కోసం గంటల తరబడి ఎదురు చూసి విసుగు పోయామని ప్రజలు పేర్కొన్నారు. ఇంటింటికి సరఫరా చేయాల్సిన గ్యాస్ బండల కోసం ప్రజలు పాత పోలీస్ స్టేషన్ ఆవరణంలో గ్యాస్ బండలను వరుసగా పెట్టి ఎండల్లో నిలబడ్డారు. దారి పొడవునా కొందరు గ్యాస్ బండలను పెట్టుకుని వాహనం కోసం వేచినిలబడ్డారు. గ్యాస్ బండల బండి వారు మధ్య దళారులకు సమాచారం ఇవ్వడంతో క్షణాల్లో బండి వద్దకు వాలుకొని గ్యాస్ బండలను ఎత్తుకు వెళ్లారని ప్రజలు ఆరోపించారు. దసరా పండుగ సందర్భంగా గ్యాస్ బండ వంట పదార్థాల తయారీకి ఎంతో అవసరమని గ్యాస్ బండల కోసం ఎదురుచూసి చూసి కళ్ళు కాయల కాశామని ప్రజలు వాపోయారు. మధ్యాహ్నం 12 గంటలకు గ్యాస్ బండ వాహనం గ్రామంలో వచ్చింది. గ్యాస్ బండి రావడంతో పరిగెడుతూప్రజలు గ్యాస్ బండల కోసం పరుగో పరుగో అంటూ పరిగెత్తారు. గ్యాస్ బండ యజమానులు అక్రమంగా అధిక వసూళ్లకు పాల్పడుతున్న సంబంధిత అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదనిసిపిఐ మండల కార్యదర్శి పెద్దహేటమారప్ప పేర్కొన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని గ్యాస్ బండలు సమయానికి సక్రమంగా అందేలా చూడాలని అక్రమ వసూళ్లను ఆపాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మారెప్ప విజ్ఞప్తి చేశారు. ప్రజలు వ్యవసాయ పనులకు స్వస్తి పలికి గ్యాస్ బండల కోసం గంటల తరబడి వేచి చూడడంతగదని అన్నారు. గ్యాస్ బండ యజమానులు ప్రజలకు ఇచ్చే గౌరవం ఇదేనాఅని ప్రశ్నించారు. గ్యాస్‌బండ గుమాస్తాను విచారించగా వాహనం టైర్ పంచరైనందున ఆలస్యం అయిందని సమాధానం ఇచ్చారు.

వందవాగీలిలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర హెూళగుంద. మండలంలోని వందవాగలిలో మంగళవారం పొలం పిలుస్తుంది రా కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయాధికారి ఆనంద్ లోక్ దళ్ మాట్లాడుతూ రైతులు నానో యూరియా, డీఏపీ ఉపయోగించాలనివివరించారు. అలాగే మూడో తేదీ లోపల అందరూ ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు సాయిల్ టెస్ట్ సర్టిఫికెట్ల గురించి రైతులకు తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా సలహా, సూచనలు ఇవ్వడానికి సిద్ధంగ ఉన్నాయని అన్నారు కార్యక్రమంలోఏ ఈవో విరుపాక్షి, ఎంపీఈవోలు ఉత్తరన్న, నరసింహులు, జస్వంత్, రైతులు, టిడిపి నాయకులుతదితరులు పాల్గొన్నారు

ప్రమాదకరంగా కల్వర్టు

విశాలాంధ్ర హెూళగుంద. హెూళగుంద నుండి ఆలూరుకి వెళ్లే రోడ్డు మధ్యలో కల్వర్టు ప్రమాదకరంగ మారింది. వంక పై నిర్మించిన కల్వర్టు ఇరు వైపులా వర్షానికి మట్టి కోసు కోవడంతో పెద్ద గుంత ఏర్ప డింది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయి. కల్వర్టు సిమెంట్ మోన అడ్డుగ ఉండడంతో వాహనాలపైకిఎగిరి పడి కొందరు ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటన కూడా ఉన్నాయని ప్రజలు పేర్కొన్నారు. వాహనాలు జారితే గుంతలో పడి ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి అని ప్రజలు ఆందోళన చెందారు. కల్వర్టుకు భారీ గుంత ఏర్పడడంతో ప్రజలే పెద్దపెద్ద కొండ రాళు అడ్డంగ పెట్టడం వల్ల వాహనాలుకి ఎలాంటి ప్రమాదం జరగటం లేదని ప్రజలు తెలిపారు. అధికారులు కల్వర్టు ఇరువైపులా గోడ నిర్మించి ప్రజలకు భద్రత కల్పించాలని సర్పంచ్ డిఎస్ హే సానుల్లా విజ్ఞప్తి చేశారు

సల్కాపురంలో ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర- కల్లూరు: కార్యక్రమం లో పాల్గొన్న పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరితరెడ్డి కల్లూరు అర్బన్ 34 వ వార్డ్ నిర్మల్ నగర్‌లో, కల్లూరు మం డలం సల్కాపురంలో లబ్దిదారుల ఇంటి వద్దకే పెన్షన్ నగదును ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి పింఛన్లు పంపిణీ చేశారు. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి,నంద్యాల పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు కే.పార్వతమ్మ, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ పాల్గొన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి

విశాలాంధ్ర -చాగలమర్రి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని రాష్ట్ర పిఆర్‌టియు కౌన్సిలర్ బి.రవీంద్రారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన ఎంతో కాలంగా పెండింగులో ఉన్న సరెండర్ లీవ్స్,ఏపిజిఎల్ఐ,డిఏ,ఎరియర్స్‌వెంటనే మంజూరు చేయాలన్నారు. 11వ పిఆర్‌సి అమలు సందర్భంలో జరిగిన నష్టాన్ని 12వ పిఆర్‌సిలో సరిదిద్ది న్యాయం చేయాలన్నారు. కొత్త పిఆర్‌సి 2023 జూలై 1 నుండి అమలు చేయాల్సి ఉన్న నేటికి అమలు కాలేదని పేర్కొన్నారు. సాధ్యమైనంత త్వరగా సానుకులంగా పై విషయంలపై ప్రభుత్వం స్పందించి, వాటి అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా కౌన్సిలర్ నారాయణ మూర్తి, నరసింహా రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, దాదాపీర్, సూర్యం, సహదేవరెడ్డి, మాబుభాష, శ్రీనివాసలు,మద్దిలేటిరాజు హరిహరనాథరెడ్డి, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

ఎస్‌జిఎఫ్ జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

విశాలాంధ్ర ఆత్మకూరు రూరల్ : నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజక వర్గం స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యం లో నిర్వహించిన జిల్లా పరిషత్ కురుకుంద పాఠశాల విద్యా ర్థులు అండర్ 14 యోగలో రాజు. అండర్ 17 కబడ్డీ ఇంటియాజ్ నియోజకవర్గం స్థాయిలో అత్యున్నత ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయికి వీరితోపాటు అండర్ 14 గర్ల్స్ వాలీబాల్ విన్నర్. అండర్ 14 బాయ్స్ వాలీబాల్ రన్నర్. ఉమేరా, సమీరా, సఫియా, మహిత, వైషనవి అక్షయ అండర్ 17 వాలీబాల్ గర్ల్స్ నాగేశ్వరమ, ఉమేర్నీ, శాంతి శృతి, కీర్తి, ఉమేరా, జాస్మిన్, శివమ్మా.స్కూల్ గేమ్ ఫెడరేషన్ నియోజవర్గ స్థాయి క్రీడలలో అత్యున్నత ప్రతిభను కనబరిచి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు కురుకుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి క్రీడాకారులకు మెడల్స్ తో అభినందించారు. ఈ క్రీడలకు ప్రాధాన్యత వహిస్తున్నటువంటి ఫిజికల్ డైరెక్టర్ చెన్నమను జాతీయస్థాయి లో క్రీడాకారులు రాణించే విధంగా తీర్చిదిద్దాలని ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ పాల్గొన్నారు.

రస్తా ఆక్రమణ తొలగింపులో కదలిక

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు పట్టణంలోని రాజా వీధిలో గల రస్తా ఆక్రమణల సమస్య మంగళవారం నాటికి అధికారుల చర్యలతో చిన్నపాటి కదలిక ఏర్పడింది. రాజా వీధి నుంచి ఎనుముల వీధికి వెళ్లే రస్తా ఆక్రమణలకు గురి అయింది. రస్తా సుమారు 13 అడుగుల వరకు ఉండాల్సి ఉండగా, కొందరు నివాస గృహాలు ఏర్పాటు చేసుకోవడంతో ఆక్రమణకు గురికావడంతో 2023 జనవరి 3వ తేదీన అదే కాలనీకి చెందిన పార్వతయ్య గ్రామపంచాయతీలో ఆక్రమ తొలగింపు పై ఫిర్యాదు చేశారు. అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో కలెక్టర్ నిర్వహించే స్పందనకు 12సార్లు, ఆత్మకూరు సివిల్ కోర్టులో, మరియు లోక్ అదాలత్ యందు ఫిర్యాదు చేశారు. అయినా అధికారులు కదలకపోవడంతో, ఐదు నెలల క్రితం లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు స్పందించి ఐదు మంది అధికారులతో కూడిన ఒక కమిటీని ఆక్రమణ తొలగింపు పై ఏర్పాటు చేశారు. ఐదు మంది కమిటీ సభ్యులైన తాహ సిల్దార్, ఎంపీడీవో, ఎస్సై,ఇ ఓ ఆర్ డి, కార్యదర్శిలు ఆక్రమణ గురైన రస్తా ను పరిశీలించి, కొలతలు వేసి మార్కింగ్ వేయడం జరిగింది. తర్వాత ఆక్రమణలదారులకు గ్రామపంచాయతీ అధికా రులు మూడు నోటీసులు ఇవ్వడం జరిగింది. కలెక్టరు, డిపిఓ ఆదేశాలతో అర్జీ దారుడు పార్వతయ్య మంగళవారం తన ఇంటి ముందున్న అరుగు, మెట్లు తొలగించారు. మిగతా ఆక్రమణలు తొలగించాల్సి ఉంది. మిగతా ఆక్రమణ లపై కూడా చర్యలు తీసుకోవాలని పార్వతయ్య అధికారులను కోరారు.

కోవెలకుంట్ల ఎక్సైజ్ ఎస్సైగా ప్రవీణ్ కుమార్ నాయక్

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: .. కోయిలకుంట్ల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ప్రవీణ్ కుమార్ నాయక్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా కోవెలకుంట్లలో పనిచేసే ఎస్సై నరసింహులు కడప జిల్లా బద్వేల్ కు అధికారులు బదిలీ చేశారు. అనంతపురం జిల్లా ఉరవకొండ ఎక్సైజ్ ఎస్ఐగా పనిచేసే ప్రవీణ్ కుమార్ నాయక్ ను కోవెలకుంట్ల కు బదిలీ చేశారు. ఈ మేరకు ప్రవీణ్ కుమార్ నాయక్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు.

రైతుల సమస్యలు తీర్చడానికే 'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-చాగలమర్రి : రైతుల వ్యవసాయంలో సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టిందని మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ తెలియజేసారు.మంగళవారం మండలం లోని చింతలచెరువు, డి.వనిపెంట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకొని అధిక దిగుబడుల సాధనకు పొలం పిలుస్తుంది కార్యక్రమం అన్నారు.అనంతరం రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించి వ్యవసాయంలో మెలకువల గురించి రైతులకు వివరించి అవగాహన కల్పించారు. పశువులు వ్యాధుల బారిన ముందస్తుగానే టీకాలు వేస్తున్నట్లు పశు వైద్యులు దీపా కుమారి తెలియజేసారు. కార్యక్రమంలో ఏఈఓ మంజుల, విహెచ్ఏ,వీఏఏ,ఏహెచ్‌ఏలు, రైతులు పాల్గొన్నారు.

ఓటు నమోదుపై నవంబర్‌లో స్పెషల్ క్యాంపియన్..

విశాలాంధ్ర జిల్లా పరిషత్ కర్నూల్ .. నగరంలోని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువత కొత్తగా ఓటర్ నమోదు చేసుకునేందుకు మరో అవకాశం కల్పిస్తున్నట్లు కర్నూల్ అర్బన్ తహసిల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ నెలలో బీఎల్వోలు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ జాబితాపై వెరిఫికేషన్ చేస్తారని అన్నారు. చనిపోయిన వారు ఎవరైనా ఉంటే వారి ఓటు హక్కును తొలగిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే 250 డెత్, 450 డబల్ ఓటర్లు ఉన్నట్లు గుర్తించామని, వాటిని తొలగిస్తున్నామని తెలిపారు. నవంబర్ నెలలో ఓటు నమోదుపై స్పెషల్ క్యాంపియన్ నిర్వహిస్తామని అందులో తప్పుల సవరణకు, కొత్తగా ఓటరు నమోదుకు అవకాశం ఉంటుం దన్నారు. ప్రజలు కూడా కుటుంబంలో ఎవరైనా చనిపోయిన వారు ఉంటే స్వచ్ఛందంగా ఓటర్ జాబితా నుంచి తొలగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పింఛన్ పంపిణీ చేసిన సర్పంచ్

విశాలాంధ్ర ఆత్మకూరు రూరల్ : మండల పరిధిలోని నల్లకాలువ గ్రామంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశానుల మేరకు గ్రామంలోని ఎస్సీ కాలనీలో పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ పి. వెంకటరమణ, సచివాలయ సిబ్బంది పీ.సీ. రాజేశ్వరి, ఎస్సీ కాలనీ టిడిపి నాయకులు పి.నాగన్నలు కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేశారు.

రేనాటి సూర్యచంద్రుల సేవా సమితికి పురస్కారం

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా ఉయ్యాల వాడ గ్రామానికి చెందిన రేనాటి సూర్యచంద్రుల సేవా సమితి అధ్యక్షులు దూదేకుల బాబుకు జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు రాజకుమారి గణియా అవార్డు అందజేశారు. మంగళవారం జిల్లా కేంద్రం నంద్యాలలోని రామకృష్ణ పీజీ కళాశాలలో జాతీయ రక్తదాన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాలు నిర్వహించే సొసైటీలకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ పీజీ కళాశాల అధినేత రామకృష్ణారెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి, స్టేట్ కమాండెంట్ అరవింద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగు ఏపిఎం, సీసీలను ఘన సన్మానం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఏపీఎంగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీ అయిన ఏపిఎం పుణ్యవతినీ ఇతర సీసీలను మండల వివోఏల యూనియన్ మరియు వివోఏల సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. వివోఏల యూనియన్ మరియు%ాు% వి ఓ ఏ ల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి పట్టు శాలువలు కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది .ఈ సందర్భంగా పలువురు వి ఓ ఏ లు మాట్లాడుతూ ఏపిఎం పుణ్యవతి మరియు సీసీలు మహిళల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు.మహిళల సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి నిర్వహించిన కార్యక్రమాలు మరువలేనివని వి ఓ ఏ ల యూనియన్ నేతలు కొనియాడారు. వెలుగు ఏ పి ఎం మరియు సీసీ లు ఏ ప్రాంతానికి బదిలీ అయినప్పటికీ నిస్వార్థంతో మహిళల సంక్షేమమే ధ్యేయంగా వారి సామాజిక ఆర్థిక రాజకీయంగా అభివృద్ధికి కృషి చేయాలని వివోఏలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో సుబ్రహ్మణ్యం హజరయ్యారు. పలువురు మహిళా సర్పంచులు మాజీ ఎంపీటీసీలు గ్రామైక్య సంఘాలు పొదుపు మహిళలు పాల్గొన్నారు. అలాగే శిరివెళ్ల ఏపిఎంగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ రెడ్డి గారికి పొదుపు మహిళా సంఘాలు మండల స్థాయి విఓఏల యూనియన్ నేతలు పాల్గొన్నారు.

జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆళ్లగడ్డలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి వయసు పైబడిన వారికి వచ్చే రోగాలు వాటి గురించి అవగాహన కల్పించారు. వయోవృద్ధులకు ప్రత్యేక ఓపి విభాగాలను ఏర్పాటు చేశారు. వారం రోజులపాటు కంటి సమస్యలు, గుండె సమస్యలు, షుగర్ వ్యాధి, మోకాళ్ళ నొప్పులు, రక్తహీనత, మతిమరుపు, క్యాన్సర్, బిపి, ఎముకలు మెత్తబడుట తదితర సమస్యల గురించి వయోవృద్ధు లకు ప్రత్యేక ఓపీలను ఏర్పాటు చేయడం జరిగిందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శబరిష్ కుమార్ తెలిపారు.

రైతులు ఆధునిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-అవుకు: రైతులు ఆధునిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ అన్నారు. మండలంలోని అవుకు సింగనపల్లి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్ రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ వరిలో యాజమాన్య పద్ధతుల గురించి మరియు డ్రోన్ యొక్క ఆధునిక పరిజ్ఞానాన్ని గురించి రైతులకు వివరించారు. మట్టి నమూనా పరీక్ష పత్రాలను రైతులకు అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివారెడ్డి, రామచంద్రుడు, గోపాలు, గుడిపాడు శివ,గ్రామ వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

3వ తేదీ నుండి దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల :

కోవెలకుంట్ల పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో ఈనెల3 తేదీ నుండి దసరా మహెూత్సవాలు నిర్వహిస్తున్నట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘ ప్రెసిడెంట్ పెండేకండి సుబ్రహ్మణ్యం తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉత్సవాలలో భాగంగా అమ్మవారు రోజు ఒక అలంకరణతో భక్తులకు దర్శనమిస్తుందని తెలిపారు. మొదటిరోజు బాల త్రిపుర సుంద రీ దేవి అలంకరణ, రెండవ రోజు గాయత్రి అలంకరణ, మూడవరోజు అన్నపూర్ణాదేవి అలంకరణ, నాలుగవ రోజు లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణ, 5వ రోజు మహా చండీ దేవి అలంకరణ, ఆరవ రోజు మహాలక్ష్మి దేవి అలంకరణ, ఏడవ రోజు సరస్వతి దేవి అలంకరణ, 8వ రోజు దుర్గాదేవి అలంకరణ, 9వ రోజు మహిషాసురఅలంకరణ, పదవరోజు రాజరాజేశ్వరి దేవి 11వ రోజు అన్నపూర్ణాదేవి అలంకరణ, 12వ రోజు గజలక్ష్మి అలంకరణ, 13వ రోజు ఉత్సవ కార్యక్రమం నిర్వహించునని ఆయన తెలిపారు.

హ్యాండ్ బాల్ పోటీలలో జాతీయ స్థాయికి ఎంపిక



విశాలాంధ్ర కొలిమిగుండ్ల : మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ లో చదువుతున్న ఇరువురు ఇంటర్ విద్యార్థులు జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ కె.సంజీవరెడ్డి మంగళవారం తెలిపారు.ఇటీవల అండర్ 17 హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైయస్సార్ కడప జిల్లా వేంపల్లి లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థులు ఉదయ్, శ్రీనివాసులు ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు.జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఇరువురి విద్యార్థులను, పోటీలలో విజయం సాధించిన తీర్చిదిద్దిన పిడి గంగాదేవిని ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం అభినందించారు. జాతీయస్థాయి పోటీలలో ఇరువురి విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాణించాలని కోరారు.

ఆయా పోటీలలో జిల్లా స్థాయికి ఎంపిక : ఏపీ మోడల్ స్కూల్ లోని పలువురు విద్యార్థులు ఆయా క్రీడ పోటీలలో రాణించి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి తెలిపారు. బనగానపల్లి నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను నందవరం జడ్పీ ఉన్నత పాఠశాల యందు ఇటీవల నిర్వహించారని తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు హర్షవర్ధన్, శ్రీవర్ధన్, అబ్దుల్,రవికుమార్, పార్థసారథి, అఫ్రిద్ లు చెస్,వాలీబాల్, కబడ్డీ, కోకో క్రీడల్లో రాణించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.

శుభ్రత అందరి బాధ్యత ఈఓ వెంకటేశ్వర్లు..

విశాలాంధ్ర - శిరివెళ్ల : గ్రామంలోని పరిసరాలతో పాటు వీధులు పరిశుభ్రంగా ఉండాలని మెరుగైన పారిశుధ్యం కోసం ప్రభుత్వం అందజేసిన చెత్తబుట్టలను శిరివెళ్ల మండలం యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో మంగళవారం ఇంటింటికి పంపిణీ చేసినట్లు ఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. సర్పంచ్ అయ్యలూరి సుభాన్ వలి టిడిపి చేతుల మీదుగా చెత్త బుట్టలను పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.ప్రతీ ఒక్కరూ బాధ్యత గా తడి, పొడి చెత్త సేకరించి, మెరుగైన పారిశుధ్యం పాటించడంతోనే ఆరోగ్యంగా ఉండవచ్చునన్నారు. తడి, పొడి చెత్త వేరు వేరు చెత్త బట్టలలో వేసేందుకు రెండు చెత్త బుట్టలు ప్రతి ఇంటికి పంపిణీ చేశామని ఈఓ పేర్కొన్నారు.కంపోస్టు ఎరువు తయారీతో వ్యవసాయం అభివృద్ధి చెందుతుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పుల్లారెడ్డి, లక్ష్మిరెడ్డి, గుర్రెడ్డి,ఇతర టిడిపి నాయకులు పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు